స్కూల్ బస్సు ఢీ.. బాలుడి మృతి

ప్రణయ్(ఫైల్)

చర్లపల్లి, డిసెంబర్ 15 : ప్రైవేట్ స్కూల్ బస్సు ఢీకొని నాలుగేళ్ల బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. భువనగిరికి చెందిన మౌనిక తన పిల్లలు యవంత్, నేహా, ప్రణయ్(4)తో కలిసి బతుకు దెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చి చర్లపల్లిలోని బీఎన్‌రెడ్డినగర్‌లో ఉంటున్నది. మౌనిక పిల్లలిద్దరు శ్రీసాయి మోడల్ స్కూల్‌లో చదువుకుంటారు. రోజువారీ మాదిరిగానే వారిద్దరినీ తయారు చేసిన మౌనిక, స్కూల్‌కు పంపించాలంటూ తన తల్లి కనకమ్మతో చెప్పి పనులకు వెళ్లింది. శ్రీసాయి మోడల్ స్కూల్‌కు చెందిన బస్సు బీఎన్‌రెడ్డినగర్‌కు వచ్చింది. కనకమ్మ తన నాలుగేళ్ల మనవడు ప్రణయ్(4)తో కలిసి ఇద్దరు పిల్లలను బస్సు ఎక్కించేందుకు ఇంటి నుంచి వెళ్లింది. ఇద్దరు పిల్లలు బస్సు ఎక్కగా.. ప్రణయ్ బస్సు పక్కనే నిలబడి ఉన్నాడు. ప్రణయ్ ఉన్న విషయాన్ని గమనించని బస్సు డ్రైవర్ ముందుకు వెళ్లడంతో.. బాలుడు బస్సు చక్రాల కింద పడి మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే బాలుడు మృతి చెందాడని, న్యాయం చేయాలని కోరుతూ స్థానికులతో కలిసి బాలుడి కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. డ్రైవర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

నగరంలో చెలరేగి పోతున్న వీధి కుక్కలు

గాయాల పాలవుతున్న చిన్నారులు..

శుక్రవారం వేర్వేరు ప్రాంతాల్లో వీధి కుక్కల దాడి

ఇద్దరు చిన్నారులకు గాయాలు

వీధి కుక్కల నుంచి రక్షణ కల్పించాలని

బల్దియాను కోరిన ప్రజలు

సిటీబ్యూరో, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ) : నగరంలో వీధి కుక్కలు చెలరేగి పోతున్నాయి. ఐదేండ్ల లోపు పిల్లలనే లక్ష్యంగా చేసుకుని ప్రతాపం చూపిస్తున్నాయి. కొంత కాలంగా నగరంలో ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. వాటికి కొనసాగింపుగా శుక్రవారం నగరంలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో వీధి కుక్కలు చిన్న పిల్లలపై దాడిచేసి, గాయపర్చాయి. ఈ రెండు ఘటనల్లో ఒకటి కత్బుల్లాపూర్‌లో జరుగగా.. రెండో ఘటన ఎల్బీనగర్‌లో జరిగింది. వీధి కుక్కల దాడిలో గాయాలపాలైన చిన్నారులు స్థానిక ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వీధి కుక్కల బారి నుంచి తమను రక్షించాలంటూ మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులను స్థానిక ప్రజలు కోరుతున్నారు. నగరంలో శుక్రవారం రెండు వేర్వేరు ప్రాంతాలలో జరిగిన వీధి కుక్కల దాడి ఘటనలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..

చిన్నారి సోమశ్రీ

కుత్బుల్లాపూర్‌లో..

దుండిగల్: పార్కులో ఆడుకుంటున్న చిన్నారిపై వీధి కుక్క దాడి చేసింది. రెండున్నరేండ్ల ఆ చిన్నారి తీవ్రంగా గాయపడింది. ఈ ఘటన నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని బండారీ లే అవుట్ కాలనీలో శుక్రవారం సాయంత్రం జరిగింది. స్థానికులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. బండారీ లే అవుట్ కాలనీ రోడ్డు నంబర్ 9 (2)లోని వేగ అపార్ట్‌మెంట్ 103 ఫ్లాట్‌లో నాగసాయి, శ్రీకాంత్ దంపతులు ఉంటున్నారు. వీరికి సోమశ్రీ అనే రెండున్నరేండ్ల కూతురు ఉంది. శుక్రవారం సాయంత్రం నాగసాయి తన కూతురు సోమశ్రీని తీసుకుని రోడ్డునంబర్ 9(సీ)లో ఉన్న పార్కుకు వెళ్లింది. అక్కడ ఆ చిన్నారి మరికొందరు చిన్నారులతో కలిసి ఆడుకుంటుండగా.. తల్లి మరికొందరు మహిళలతో కలిసి పక్కనే మాట్లాడుతున్నది. అదే సమయంలో పార్కులోకి వచ్చిన ఓ కుక్క ఒక్కసారిగా సోమశ్రీపై దాడి చేయడంతో పాటు.. చిన్నారి మెడపై కరిచింది. ఆ చిన్నారి భయంతో పెద్దగా అరిచింది. అక్కడే ఉన్న కొందరు కుక్కను తరిమి వేశారు. అనంతరం గాయపడిన బాలికను తల్లిదండ్రులు నిజాంపేటలోని హోలిస్టిక్ వైద్యశాలలో చేర్పించి, చికిత్స అందిస్తున్నారు.

ఎల్బీ నగర్‌లో..

ఎల్బీనగర్: ఇంటి ఎదుట ఆడుకుంటున్న చిన్నారుల పైకి ఓ కుక్క వచ్చి దాడికి పాల్పడింది. ఈ ఘటనలో చిన్నారి బిట్టు తీవ్ర గాయాలకు గురయ్యాడు. మరో ఇద్దరు చిన్నారులు పరుగెత్తి కుక్క నుంచి తప్పించుకున్నారు. ఈ ఘటన గడ్డిఅన్నారం డివిజన్ శాంతినగర్‌లో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. శాంతినగర్‌కు చెందిన ఐదేండ్ల బాలుడు బిట్టుతో పాటు మరో ఇద్దరు చిన్నారులు ఇంటి ఎదుట ఆడుకుంటున్నారు. రెండు వీధి కుక్కలు వీరి వైపు వేగంగా అరుస్తూ వచ్చాయి. ఈ అరుపులకు భయపడిన ముగ్గురు చిన్నారులు తమ ఇంటిలోకి పరిగెత్తారు. వీరి వెంటే ఇంటిలోకి అరుస్తూ వచ్చిన ఓ కుక్క చిన్నారి బిట్టుపై దాడిచేసి, కాలు వెనుక భాగంలో గట్టిగా కరిచింది. పిల్లల అరుపులు విన్న కుటుంబ సభ్యులు అరవడంతో కుక్క బాలుడిని వదిలి పారిపోయింది. బాలుడి శరీరంపై కుక్క రెండు మూడు చోట్ల గాయపర్చింది. ఈ ఘటనతో ఒక్కసారిగా కాలనీ వాసులంతా భయాందోళనకు గురయ్యారు. ఇదిలా ఉండగా.. చిన్నారులపై కుక్కలు దాడి చేసిన ఘటన సీసీ కెమెరాల్లో రికార్డయ్యింది. ఈ వీడియోలు చక్కర్లు కొట్టాయి. వీధి కుక్కల బారి నుంచి తమను కాపాడాలని, చిన్నారులకు రక్షణ కల్పించాలని మున్సిపాలిటీ అధికారులను స్థానికులు కోరుతున్నారు.

బిట్టు కాలుకు గాయాలు

హోటల్ రిజర్వేషన్ పేరుతో రూ.5.8 లక్షలు టోకరా

సిటీబ్యూరో, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): హోటల్ రిజర్వేషన్లు చేసే పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో ఓ ప్రైవేట్ ఉద్యోగికి సైబర్ నేరగాళ్లు రూ. 5.8 లక్షలు టోకరా వేశారు. శివలాల్‌నగర్‌కు చెందిన బాధితుడి టెలిగ్రామ్ ఐడీకి హోటల్ రిజర్వేషన్‌కు సంబంధించిన గ్రూప్‌లో ఆన్‌లైన్‌లో వర్క్ చేయాలని ఓ మెసేజ్ వచ్చింది. అది నిజమని నమ్మిన బాధితుడు.. వాళ్లతో మాట్లాడటంతో కొన్ని టాస్క్‌లు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం రిజర్వేషన్‌వర్క్.కామ్ అనే ఒక వెబ్‌సైట్‌లో మీరు పెట్టుబడి పెట్టి హోటల్స్ రిజర్వేషన్ చేయాలంటూ సూచించడంతో బాధితుడు రూ. 30 వేలు పెట్టుబడిగా పెట్టాడు. ఆ తరువాత లాభాలు స్క్రీన్‌పై కనిపిస్తూ వచ్చాయి. వాటిని విత్‌డ్రా చేసుకోవాలంటే మరింత పెట్టుబడి పెట్టాలంటూ సూచించారు. దీంతో బాధితుడితో పలుమార్లు రూ. 5.8 లక్షలు పెట్టుబడిగా పెట్టించి మోసం చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సీసీఎస్ సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ఒడిశా నుంచి సరఫరా.. నగరంలో గంజాయి దందా

ఇద్దరి అరెస్టు.. 100 కిలోల గంజాయి స్వాధీనం

సిటీబ్యూరో, డిసెంబరు 15 (నమస్తే తెలంగాణ): గంజాయి దందా చేస్తున్న ఇద్దరిని మొయినాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.5.5లక్షల విలువజేసే 100 కిలోల గంజాయి, కారు, ద్విచక్రవాహనం, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. మొయినాబాద్ లోని ముడిమ్యాల రిజర్వ్ ఫారెస్ట్ పరిసర ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నదని సమాచారం అందుకున్న మొయినాబాద్ పోలీసులు శ్రీరామనగర్, సూరంగల్, వెంకటాపూర్ తదితర గ్రామ శివారు ప్రాంతాల్లో గస్తీ నిర్వహించారు.

ఈ క్రమంలో సూరంగల్ శివారు ప్రాంతంలో ఉన్న ఏఎంఆర్ వెంచర్‌లో నిర్మాణంలో ఉన్న ఒక ఇంటి ఆవరణలో గంజాయి విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు పోలీసు బృందం ఆ ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా.. ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో కనిపించారు. పోలీసులను చూసిన వారిద్దరు అక్కడి నుంచి పారిపోయేందుకు యత్నించారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.5.5లక్షల విలువజేసే 100 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ జగదీశ్వర్ రెడ్డి

ధూల్‌పేటలో తగ్గని గంజాయి విక్రయాలు..

రాజస్థాన్‌కు చెందిన బావర్‌ఖాన్(37) డ్రైవర్. ఉపాధి కోసం నగరానికి వలసొచ్చిన అతడు మేడ్చల్‌లో నివాసముంటున్నాడు. తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో గంజాయి వ్యాపారాన్ని ఎంచుకున్నాడు. ఒడిశాలోని మనోజ్ అనే గంజాయి వ్యాపారితో పరిచయం పెంచుకున్నాడు. ఈ క్రమంలో అతడి వద్ద నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, నగరంలో ఎక్కువ ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. గురువారం తన కారుతో ఒడిశా వెళ్లిన బావర్‌ఖాన్.. అక్కడ మనోజ్ వద్ద నుంచి రూ.5.5లక్షల విలువ జేసే 100 కిలోల గంజాయి కొనుగోలు చేశాడు. ఈ గంజాయిని ధూల్‌పేటకు చెందిన సునీల్‌సింగ్‌కు కిలో రూ.వెయ్యి చొప్పున విక్రయించేందుకు ఒప్పందం చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం నగర శివారు ప్రాంతానికి చేరుకుని సునీల్‌సింగ్‌కు సమాచారమిచ్చాడు. ఏఎంఆర్ వెంచర్‌లోని నిర్మాణంలో ఉన్న ఇంటి వద్దకు వెళ్లాలని, అక్కడ తన సోదరుడు నితేశ్‌సింగ్ లేదా బావమరిది వినేష్‌సింగ్ ఉంటాడని, వారికి గంజాయిని అప్పగించాలని సూచించాడు. ఈ మేరకు బావర్‌ఖాన్ ఏఎంఆర్ వెంచర్‌లో నిర్మాణంలో ఉన్న ఇంటి వద్దకు వెళ్లి అక్కడున్న నితేసింగ్‌కు గంజాయిని అందజేశాడు. అంతలోనే మొయినాబాద్ పోలీసులు అక్కడికి చేరుకుని నిందితులిద్దరిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి 100 కిలోల గంజాయితో పాటు కారు, ద్విచక్రవాహనం, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించిన వారిలో మొయినాబాద్ ఎస్ఐ కిషన్‌సింగ్, హెడ్‌కానిస్టేబుల్ దేవిసింగ్, కానిస్టేబుల్ రాజు, హోమ్‌గార్డు సత్తయ్య తదితరులు ఉన్నారు.

కెనరా బ్యాంక్ | కెనరా బ్యాంక్ భారత ప్రభుత్వ రంగ సంస్థ | Syndicate | రేవూర్ శాఖ | మెయిన్ రోడ్, రేవూర్ PO | సూర్యాపేట్ జిల్లా - 508206. ఫోన్: 7382932262

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన, రేవూర్ శాఖ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/ భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన విధంగా రేవూర్ శాఖకు 12-12-2023 నాటికి కాంట్రాక్చువల్ బకాయిలు **రూ. 8,69,48,003.76/-** (ఎనిమిది కోట్ల అరవై తొమ్మిది లక్షల నలభై ఎనిమిది వేల మూడు రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే) రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన"** 17-01-2024న విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు మరియు చిరునామా: 1) M/s పెద్దమ్మ కోల్డ్ స్టోరేజ్ LLP, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్, దేవిరెడ్డి బాల వెంకట్ రెడ్డి, తండ్రి బాల గురువా రెడ్డి, సర్వే నం. 725/E, దొండపాడు గ్రామం, చింతలపాలెం మండలం, సూర్యాపేట్ జిల్లా, తెలంగాణ-508246. **2) దేవిరెడ్డి బాల వెంకట్ రెడ్డి తండ్రి బాల గురువా రెడ్డి,** ఇం.నం. 1-12/1, మణికొండ, పోచమ్మ కాలనీ, పుప్పాలగూడ, రాజేంద్రనగర్, హైదరాబాద్-500089. **3) మడతల నాగి రెడ్డి తండ్రి బాల గురువా రెడ్డి,** 1-168, గుడిమల్కాపురం, చింతలపాలెం (మం), సూర్యాపేట్ జిల్లా- 508246, **4) మెట్టు కోటి రెడ్డి తండ్రి గోవింద రెడ్డి,** 1-180, దొండపాడు (గ్రా), చింతలపాలెం (మం), సూర్యాపేట్-508246, **5) మారుడి ప్రభాకర్ రెడ్డి తండ్రి లక్ష్మా రెడ్డి** 5-62, కొత్తూరు (గ్రా), తమ్మారం (P), చింతలపాలెం మండలం, సూర్యాపేట్ - 508246, **6) మెట్టు నారాయణమ్మ భర్త కోటి రెడ్డి,** 1-180, దొండపాడు గ్రామం, చింతలపాలెం (మం), సూర్యాపేట్-508246, **7) బొడ్డు రాధమ్మ భర్త వెంకన్న,** 12-155/59/K, బాబూనగర్, కోదాడ మండలం, సూర్యాపేట్ జిల్లా, తెలంగాణ- 508205, **8) బోడ వెంకట్ రెడ్డి తండ్రి కృష్ణా రెడ్డి,** గుడిమల్కాపురం గ్రామం, గుడిమల్కాపురం మండలం, సూర్యాపేట్ జిల్లా-508246, **9) బోడ పోలి రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి** 1-37, మేళ్ళ చెరువు, గుడిమల్కాపురం, సూర్యాపేట్, తెలంగాణ-508246, **10) మడతల బాల గురువా రెడ్డి తండ్రి మడతల బాల్‌రెడ్డి,** 1-168, గుడిమల్కాపురం, చింతలపాలెం (మం), సూర్యాపేట్-508246, **11) అన్నపురెడ్డి మంగమ్మ భర్త A.కోటి రెడ్డి** 5-56, కొత్తూరు, మేళ్ళచెరువు, తమ్మారం, సూర్యాపేట్, తెలంగాణ-508246, **12) మారుడి జానకమ్మ భర్త లచ్చిరెడ్డి,** 5-62, కొత్తూరు, మేళ్ళచెరువు, తమ్మారం, సూర్యాపేట్ జిల్లా, తెలంగాణ-508246.

ఆస్తుల వివరణ

ఆస్తి-1: M/s పెద్దమ్మ కోల్డ్ స్టోరేజ్‌కు చెందినది- M/s పెద్దమ్మ కోల్డ్ స్టోరేజ్ పేరున ఉండి సూర్యాపేట్ జిల్లా, చింతలపాడు మండలం, దొండపాడు గ్రామం, విస్తీర్ణం ఎ.1-04 గుంటలు, సర్వే నం. 725/E లోని ఖాళీ వ్యవసాయేతర భూమి యొక్క MODTD రిజిస్ట్రేషన్‌తో EMT. (ఆస్తి, మే 2017 లో పొందినందున సేల్ డీడ్ విలువ పరిగణించబడుతుంది). సరిహద్దులు: ఉత్తరం: మెట్టు నాగమ్మ భూమి, దక్షిణం: అన్నపురెడ్డి పిచ్చిరెడ్డి భూమి, తూర్పు: దొండపాడు నుండి గుడిమల్కాపూర్‌కు R&B రోడ్, పడమర: మెట్టు జోజిరెడ్డి భూమి.

రిజర్వు ధర: రూ .5,61,36,000/- బయానా: రూ.56,13,600/-

ఆస్తి-2: శ్రీమతి మెట్టు నారాయణమ్మకు చెందినది- శ్రీమతి మెట్టు నారాయణమ్మ భర్త శ్రీ కోటిరెడ్డి పేరున ఉండి సూర్యాపేట్ జిల్లా, హుజూర్‌నగర్ మండలం, హుజూర్‌నగర్ టౌన్ లిమిట్స్ వద్దగల 163.40 చ.గజాల విస్తీర్ణం, సర్వే నం. 127/AA లోని ఖాళీ వ్యవసాయేతర భూమి యొక్క MODTD రిజిస్ట్రేషన్‌తో EMT. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ భూమి ప్లాట్ నంబర్లు 27 & 28, దక్షిణం: ఖాళీ భూమి ప్లాట్ నం. 59, తూర్పు: బజార్, పడమర: వట్టిపులి గోపయ్య గోడ.

రిజర్వు ధర: రూ.28,76,000 /- బయానా: రూ.2,87,600/-

ఆస్తి-3: శ్రీ దేవి రెడ్డి బాల వెంకట రెడ్డికి చెందినది - శ్రీ దేవిరెడ్డి బాల వెంకట రెడ్డి తండ్రి బాల గురువా రెడ్డి పేరున ఉండి హైదరాబాద్, మణికొండ, పోచమ్మ కాలనీ, సర్వే నం. 173, ప్లాట్ నం.3, ఇంటి నం. 1-12/1 తో నివాస భవనం యొక్క MODTD రిజిస్ట్రేషన్‌తో EMT. సరిహద్దులు: ఉత్తరం: భవనం, దక్షిణం: 40' వెడల్పు రోడ్, తూర్పు: 20' వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నం.2

రిజర్వు ధర: రూ.1,48,04,000/- బయానా: రూ.14,80,400/-

ఇ-వేలం తేది & సమయం: 17-01-2024, ఉ.11.30 గం. నుండి మ.12-30 గం. మధ్య (అమ్మకం ముగిసే వరకు ప్రతిసారి 5 నిమిషాల కాలవ్యవధితో అపరిమిత పొడిగింపులలో) బయానా డిపాజిట్ చేయుటకు చివరితేది: 16-01-2024, సా.5.00 గం. వరకు.

***బ్యాంక్‌కు తెలిసిన తాకట్టు రుణ భారాలు లేవు.**

రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని ఆథరైజ్డ్ ఆఫీసర్, కెనరా బ్యాంక్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా కెనరా బ్యాంక్, రేవూర్ శాఖ **A/c నం. 209272434, IFSC కోడ్: CNRB0001664** జమకు RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా డిపాజిట్ చేయాలి.

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కోసం **కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)**లో ఏర్పాటు చేసిన "ఇ-ఆక్షన్" లింక్‌ను రిఫర్ చేయండి లేదా **శ్రీ మల్లేష్, మేనేజర్, రేవూర్ శాఖ, కెనరా బ్యాంక్, ఫోన్ నం. 7382932262/ 8247575056** ను ఏదేని పనిరోజున కార్యాలయ వేళలలో సంప్రదించండి.

తేది: 12-12-2023, ప్రదేశం: రేవూర్ **అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**